తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
15 సెప్టెంబర్ 2025
పేజీలు : 10
Follow :

- పట్టింపులేని అధికారులు
- ప్రభుత్వంపై నానాటికి పెరుగుతున్న వ్యతిరేకత

# ఉదాసీనత వల్లే.. పడకేసిన పాలన



**శివ్వంపేట సెప్టెంబర్ 14 జనంసాక్షి:** గ్రామీణ, మండల స్థాయి అధికారులు వ్యవహరిస్తున్న తీరు వల్ల ప్రభుత్వంపై ప్రజల్లో నానాటికి వ్యతిరేకత పెరిగిపోతున్నది. దీనికి తోడు ఏదైనా సమస్యపై ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తే సమయ పాలన పాటించకపోవడంతో పాటు మధ్యాహ్నమే ఇండ్లకు వెళ్లడం లేదంటే దూరుసుగా సమాధానాలు చెప్పడం వారి వంతుగా మారింది. అసలే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగకా కింది స్థాయిలో సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు వంటి ప్రజాప్రతినిధులు లేకపోవడంతో ప్రజలు వారి సమస్యను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తే అధికారుల వ్యవహరిస్తున్న తీరు వల్ల ప్రజలు విసుగు చెందుతున్నారు. అదేవిధంగా ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు వేలాది రూపాయల అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి, పంటలు సాగు చేశారు. వరి పంట ప్రస్తుతం పొట్ట దశకు వచ్చిక కూడా ఇప్పటికి సరైన యూరియా సరఫరా లేదు, యూరియే కాదు, పోటాష్, అమోనియా వంటి సరైన నిల్వలు లెవ్వు, ఏమిటి దుస్థితి అనీ రైతులు చర్చించుకుంటున్నారు. ఒక పక్క ప్రజా సమస్యలు మరోపక్క రైతులకు సకాలంలో యూరియా దొరకకా అయోమయానికి గురవుతుంటే, గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు అధికారులు వ్యవహరిస్తున్న తీరు వల్ల కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత పెరిగిపోతున్నది. అంతేకాదు ఈ ప్రభుత్వం అధికారుల పట్ల సీరియస్ గా లేకపోవడం వారిపట్ల ఉదాసినత వైఖరితో వ్యవహరిస్తుందనే ఆ భావన ఇప్పటికే ప్రజల్లో నాటుకుపోయింది. దీనికి ఆజ్యం పోసేలా అధికారులు పాలన పక్కకు పెట్టి తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక జిల్లా స్థాయి నుంచి మొదలుకొని గ్రామీణ స్థాయి వరకు సంబంధిత శాఖల అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఎవరికివారు వారు ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా మారిపోయిందంటున్నారు. కిందిస్థాయిలో మమ్మల్ని ప్రశ్నించే ప్రజాప్రతినిధులు లేరు కానుక మేము మా ఇష్టం వచ్చినట్లు రావచ్చు, పోవచ్చు అనే పద్ధతిలో వారి వ్యవస్థ కొనసాగుతున్నది. ఇది ఇలా ఉండగా మండల స్థాయి అధికారులు అయితే ఒక్కొక్కరు వచ్చి 4 నుంచి 5 సంవత్సరాలు గడుస్తున్నా వారి పని చేసే ప్రదేశం వద్దే కుర్చీలకు అంటుకుపోయారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చాక కింది స్థాయి లో అధికారులను బదిలీలు చెయ్యకపోవడంతో వారు ఇక మమ్మలి అడిగే నాథుడే లేదు, మాకు ఇష్టం వచ్చినప్పుడు వస్తాం, పోతాం, ఎవ్వరైనా పని మీద ఫోన్ చేస్తే, విలేజీల్లో ఉన్నాం, రేపు కలుద్దాం అంటూ దాటవేస్తున్నారు. అదే కమిషన్లు పుచ్చుకునేది, సెటిల్మెంట్లు చేసుకునేది ఉంటే, వెంటనే ఫోన్ లిఫ్ట్ చేస్తారు, ఆ ఆ విషయాల్లో సంబంధిత వ్యక్తులతో మాట్లాడతారు. ఇలా అధికారులు అవాలంబిస్తున్న విధానాలు, పంచరంగుల ప్రచారాలు, డాంభికాలే ప్రభుత్వనికి చెడ్డపేరు తెచ్చిపెడుతున్నాయి. అయితే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగకపోవడం వల్ల గ్రామాల్లో ప్రజలకు కనీస సాదుపాయాలు, మౌలిక వసతులకు కూడా నోచుకోవడం లేదు, ఇందులో ముఖ్యంగా తాగునీరు, *మిగతా 2లో..*



# 'హరికథ' పోస్టర్ ఆవిష్కరణ

**మక్తల్ వాసులు తీసిన సూపర్ హిట్ కావాలి : మంత్రి వాకిటి శ్రీహరి**

**నవంబర్ 7న విడుదల కానున్న మూవీ**

**మక్తల్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి)** ఐరావత సినీ కల్చర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మితమైన హరికథ సినిమా విడుదల తేదీ పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర పాడి పశుసం వర్ధక, డెయిరీ, క్రీడా యువజన, మత్స్య శాఖా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆవిష్క రించారు. నవంబర్ 7వ తేదీన హరికథ సినిమా విడుదలవుతుందని ప్రకటించారు. మక్తల్ ప్రాంత వాసులతో రూపొందించబడిన హరికథ సినిమా భారీ స్థాయిలో సూపర్ హిట్ అయి, ఈ ప్రాంత వాసులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు. దర్శకుడు అనుదీప్ రెడ్డితో పాటు నిర్మాతలు రంజిత్ గౌడ్, వివేకానంద, రాఘవేందర్, కవిత అందరూ ఈ ప్రాంత వాసు లేనని అన్నారు. చాలావరకు మక్తల్ నియోజకవర్గం లోని చుట్టుపక్కల ప్రాంతాల్లో అద్భుతమైన లొకేషన్ లలో సినిమా ఆవిష్కరించారని, పూర్తిగా కుటుంబ సభ్యులందరూ కలిసి సినిమాను ఎంజాయ్ చేయవచ్చని తెలిపారు. నవంబర్ 7వ తేదీన విడుదలవుతున్న హరికథ సిని మాను ఈ ప్రాంత వాసులే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అందరూ వీక్షించాలని కోరారు. చిత్ర దర్శకుడు అనుదీప్ రెడ్డి మాట్లాడుతూ హరికథ సినిమా వినూత్నమైన సినిమా అని, అన్ని వర్గాలకు నచ్చే కుటుంబ ప్రేమ కథా చిత్రం అని, ఎక్కడ రాజీ పడకుండా అంద రికీ నచ్చేలా తీశామని తెలిపారు. అనంతరం నిర్మాతలు మాట్లాడుతూ దర్శకుడు చెప్పిన కథ చాలా బాగుందనిర సినిమా చాలా బాగా వచ్చిందని, నవంబర్ ఏడో తేదీన రిలీజ్ అవుతున్న సినిమాను ప్రజలందరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరికథ సినిమా నటులు కిరణ్, రంజిత్, సజ్జన్, అఖిల్ రామ్, లావణ్య, కీర్తి, భాస్కర్, కృష్ణ, ఇతర సాంకేతిక నిపుణులు, నాయకు లు, తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబి వేడుకల్లో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి టౌన్, సెప్టెంబర్ 14 (జనం సాక్షి)** మిలాద్ ఉన్ నబీ పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని నాల్సాబ్ గడ్డ మదీనా చౌరస్తాలో ప్రతి సంవత్సరం లాగే టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో మాజీ కౌన్సిలర్ హఫీజ్ షేక్ షఫీ ఆధ్వర్య ంలో ఆదివారం ప్రత్యేక అలంకరణతో ఏర్పా టు చేసిన వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ వర్కి ంగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. అనంతరం ఏర్పా టు చేసిన కవ్వాలిలో జగ్గారెడ్డి పాల్గొన్నారు. వివిధ రకాల పూలు డెకరేషన్ ఐటమ్స్‌తో అద్భుతంగా అలంకరించిన ఇస్లాంకు సంబ ంధించిన నమూనాలను వీక్షించేందుకు వేలా ది మంది భక్తులు హాజరైనారు. ఇక్కడ ఏర్పా టు చేసిన వివిధ రకాల జంతువులు పక్షులు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. మిలాద్ ఉన్ నబీ పండుగ శాంతి, దయ, కరుణ, ఐక్యత వంటి విలువలను గుర్తు చేస్తుందని అన్నారు, మహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి మార్గంలో అందరం నడవాలని హఫీజ్ షఫీ తెలిపారు. అనంతరం మదీనా చౌరస్తా నుండి భారీ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో జగ్గారెడ్డి జగ్గారెడ్డి పాల్గొన్నారు ఈ వేడుకల లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కృష్ణ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కూన సంతోష్, కిరణ్ గౌడ్,మార్కెట్ కమిటీ మెంబర్ మొయిజ్ ఉద్దీన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు తాహేర్, మహమ్మద్ ఫయిజ్ బావజీర్, రహమత్, కుతుబ్ , షాహిన్, ఆమెర్ తోపాటు మత పెద్దలు, కార్యకర్తలు మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.



# మక్కిన బియ్యంతో మధ్యాహ్న భోజనం



**పట్టించుకోని అధికారులు**



**మల్దకల్ సెప్టెంబర్ 14 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మం డలం అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రతినెల సరఫరా అవుతున్న మధ్యాహ్న భోజనం పథకానికి మక్కిన బియ్యం సరఫరా చేశారు.విద్యార్థుల కోసం ప్రభుత్వము నాణ్యమైన బియ్యాన్ని పంపిణీ చేయాల్సి ఉండగా గద్వాల సివిల్ సప్లై గోదాం నుండి ఆగస్టు నెలలో సరఫరా చేశా రు. ప్రతి నెల 8 క్వింటాల్ నుండి 12 క్విం టాల్ వరకు వస్తున్నాయి.మక్కిన బియ్యంతో విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినడం వలన వాంతులు,విరేచనాలు అస్వస్థతకు గురి అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపించారు. విద్యాశాఖ అది. కారులు పట్టించుకోకపో వడంతో పాఠశా లలకు ఇష్టారాజ్యంగా మక్కిన బియ్యాన్ని సరఫరా చేస్తున్న పట్టించుకోవడంలేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకంపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఏజెన్సీ వారు కూడా ఇష్టం వచ్చినట్లు భోజనాలు వండుతున్నారని వి ద్యార్థి తల్లిదండ్రులు వాపోయారు. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే బియ్యాన్ని వాపాస్ తీసుకుని కొత్త బియ్యాన్ని ఇవ్వాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



## బాధితున్ని పరామర్శించి, ఆర్థిక సహాయం

- బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు - కానుగుల జోగయ్య

**వెల్దండ సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన కొప్పు నరసింహ ఇటీవల హార్ట్ ఎటాక్ రావడంతో హైదరాబాదులో చికిత్స పొంది ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకుడు కానుగుల జోగయ్య కొప్పు నరసింహను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితుని ధైర్యంగా ఉండాలని కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కొప్పు నరసింహను పరామర్శించిన వారిలో వెల్దండ మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్,మాజీ ఎంపీటీసీ లింగం, మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ వార్డ్ నెంబర్ అంజయ్య,యువ నాయకులు సిర్సనగండ్ల శేఖర్, పిల్లి శ్రీను, బిట్టి సైదులు, మట్ట పర్వతాలు గౌడ్, మల్లేష్, కట్ట అనిల్ కుమార్,మక్కపల్లి యాదగిరి,నాగిళ్ల శివరాజ్ వానరాశి శేఖర్ పాల్గొన్నారు.

## మున్నూరు కాపు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శేషంపల్లి నర్సింహులు ఎన్నిక

**మల్దకల్ సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారము మెదక్ జిల్లా తూప్రాన్ మండలం



మూసాయిపేట పార్సన్ గ్రీన్ హౌస్ లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుట్ట పురుషోత్తం పటేల్ రావు,రాష్ట్ర మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య పటేల్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం శేషంపల్లి గ్రామానికి చెందిన నరసింహులును రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు పుట్టపురుషోత్తం రావు పటేల్,ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య పటేల్ సమక్షంలో నియామక పత్రాన్ని అందుకున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా తాను ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈయన నియామకం పట్ల గద్వాల జిల్లా మున్నూరు కాపు సంఘం సభ్యులు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## కవులు స్ఫూర్తివంతమైన కవిత్వం రాయాలి

వనపర్తి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 14 జనం సాక్షి**

కవులు తమ కవిత్వాన్ని సమాజానికి స్ఫూర్తిని చేలా రచించాలని జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు ఆర్ లోక్ నాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో డా.కంటే నిరంజనయ్య రచించిన "కాల గమనం" పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కవులు ఈ సమా జాన్ని నిశితంగా పరిశీలిస్తూ తమ రచనల ద్వారా వ్యక్తం చేస్తారు కాబట్టి సమాజాన్ని చైతన్య పరిచే రచనలు రావాలని ఆయన కోరారు. సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఒకనాటి కవులు కల్పిత సాహి త్యంతో పాటు యాదార్థ విషయాలను కళ్ళకు కట్టినట్లు రచించేవారని పాఠకులను కదిలించే కవిత్వం రావాలని అన్నారు.కవి డా.నిరంజనయ్య మాట్లాడుతూ గత మూడు దశాబ్దాల తన జీవిత కాలంలో ఎదురైన గ్రహించిన సన్నివేశాలను అనుభవాలను కవితలలో వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు.తన రచనలకు ఎంతో మంది స్ఫూర్తిగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. అనంతరం కవి



నిరంజనయ్యను పలువురు అభిమానులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మానించారు. ఈనాటి కార్యక్రమంలో ప్రముఖ కవి జనజ్వాల హై కోర్టు అడ్వకేట్ పాండు,ఎంఇఒ లు మద్దిలేటి నరసింహ, జైభీం సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బందారు శ్రీనివాస్ రాంబాబు జగదీశ్వర్ వివిధ ఉపాధ్యాయ సేవా సంఘాల నాయకులు బౌద్ధారెడ్డి, మహిపాల్ రెడ్డి వరప్రసాద రావు గద్వాల కృష్ణ,వెంకటయ్య,సూర చంద్ర శేఖర్ భోజరాజు గంధం నాగరాజు రాజారాం ప్రకాష్ ఎద్దుల యాదగిరి సత్యనారాయణ కృష్ణయ్య సుధాకరాచారి గిరిరాజాచారి కిరణ్ కుమార్, ప్రవీణ్ కుమార్ సింగోటం పెద్ద రంగన్న చెన్నమ్మ బైరోజు చంద్ర శేఖర్ నరేష్ కుమార్ పాల్గొన్నారు.

## ఉదాసీనత వల్లే పడకేసిన పాలన

మురికికాల్వల పరిశుభ్రత, కరెంట్ సమస్య, పరిసరాల పరిశుద్ధ్యం లేదు, విధిలైట్లు వెలగడం లేదు, గ్రామాలలో ఇక అధికారుల విషయం చెప్పనక్కర్లేదు. పనితీరు, వారి ప్రవర్తన విధానంలో మార్పు రాకపోగా, ఇంకా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. మేము నెల నెల జీతాలు తీసుకుంటాం కానీ పని చేయం, మొన్నటికి మొన్న బోర్పట్ల వద్ద కరెంటు సమస్య ఉన్నదని నాలుగు రోజులు రెండు జిల్లాల్లో 8 మండలాలకు మంచినీరు సరఫరా కాలేదు. ఇటీవల సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండలం చక్రియాల వద్ద పైపులైన్ లికేజ్ ఉన్నదని 5 రోజులు భగీరథ నీళ్ల సరఫరా చేయలేదు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అధికారుల పట్ల మెతక వైఖరి అవలంభించడం వల్లే వారు మొద్దు నిద్రలోకి వెళ్తున్నారని పలువురు బహిరంగానే ప్రభుత్వ తీరును విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మెలకువకు వచ్చి కిందిస్థాయి పాలన ఏవిధంగా ఉన్నదో యంత్రాంగం ఏ విధంగా పనిచేస్తుందో, నిఘావర్గాలతో నివేదికలు తెప్పించుకుంటే విస్తు పోయే వాస్తవాలు బయటికి వస్తాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## నేడు,రేపు డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు

కళాశాలలోనే ఉచితంగానే దోస్త్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 14(జనంసాక్షి)**

నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం లో గల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాలలో నేడు, రేపు స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్,తెలంగాణ (దోస్త్ 2025-26) మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వ డిగ్రీ కళశాల పాలెంలో మిగిలిన సీట్లు స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేస్తామని వారు వెల్లడించారు. ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థులు తమ సర్టిఫికెట్లతో నేరుగా మా కళాశాలలో సంప్రదించా లని సూచించారు. తమ కళాశాలలో ఉచితంగానే దోస్త్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేస్తామని వివరించారు.మా కళాశాలలో బిఏ, బి.ఎ.ఎల్,బికాం,



బికాం.కంప్యూటర్, బిఎస్సీ.ఫిజికల్ సైన్స్, బిఎస్సీ లైఫ్ సైన్స్, బిఎస్సీ.కంప్యూటర్ సైన్స్, బిజెడ్సీ,బిజెడ్సీ.కంప్యూటర్ సైన్స్,డేయిరీ సైన్స్ కోర్సులు ఉన్నాయని తెలిపారు.స్పాట్ అడ్మిషన్లు ఈనెల 16వ తేదీ వరకు మాత్రమే ఉంటుందని కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

**మక్తల్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి)**

మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్, నాయకులు కట్ట సురేష్ కుమార్ గుప్తా తెలిపారు. మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఇప్పటికే చాలా చోట్ల ప్రారంభం అయ్యాయని, చాలా మంది లబ్ధిదారులకు తొలి విడతలో లక్ష రూపాయలు సైతం అకౌంట్లలో జమ అయ్యాయని తెలిపారు. వారందరూ త్వరితగతిన మిగిలిన పనులు పూర్తిచేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. కొన్ని చోట్ల ప్రారంభం కాకపోతే, వెంటనే ప్రారంభించి పూర్తి చేసేలా కమిటీ సభ్యులు చొరవ తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి అయితేనే మిగతా లబ్ధిదారులకు రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యే అవకాశం ఉందని, వీలైనంత త్వరగా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 14 జనం సాక్షి**

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వనపర్తి పట్టణంలోని 7వ వార్డుకు చెందిన కురుమూర్తి హార్ట్ స్ట్రోక్‌తో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సోమవారం వారి నివాసం వద్ద కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తాడి పర్తిలో తన మేనమామ వెంకట్రామ్ రెడ్డి అల్లుడు నాగే శ్వర్ రెడ్డి శనివారం సాయంకాలం మృతి చెందారు.ఈ క్రమంలో ఆదివారం ఎమ్మెల్యే మృతుడి నివాసం వద్ద కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం



మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి వివరించారు. కుటుంబంలో ఎలాంటి ఇబ్బందు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని భార్య కవితతో పాటు,కుమారులు పవన్ కుమార్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డిలకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య,వనపర్తి పట్టణ ఏడో వార్డు స్థానిక మాజీ కౌన్సిలర్ నక్క రాములు, గోపాల్పేట కాంగ్రెస్ పార్టీ సత్య శీలా రెడ్డి, వాడల పర్వతాలు, లోకా రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీశ్రీనివాసులు, సురేష్ గౌడ్ నాయకులు,లక్కాకుల సతీష్, వనపర్తి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు పాకనాటి కృష్ణయ్య, బి కృష్ణ, మాజీ కౌన్సిలర్ బ్రహ్మంచారి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**మక్తల్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి)**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని లేడీ ఎస్సై తెలిపారు. తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ బాల బాలికల పోటీలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక లేడీ ఎస్సై రేవతి ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, రాష్ట్ర స్థాయి క్రీడల్లో విజయం సాధించాలని ఆమె తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ ఈ జిల్లా స్థాయిలో క్రీడా ప్రతి భను చాటిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈ నెల 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు పంపుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, కాంగ్రెస్ నాయకుడు కోల్ల వెంకటేష్, జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, పిడిలు కోశాధికారి బి. రూప, రేణుక, లావణ్య, నవీన్ కుమార్, అన్నదాత రుద్ర సముద్రం రామలింగం, తల్లిదండ్రులు నాగమణి, ఆంజనేయులు, అనిల్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిగ్రీలో చేరేందుకు చివరి అవకాశం



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 14(జనంసాక్షి):** ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు డిగ్రీలో చేరేందుకు ఈ నెల 15,16 తేదీలు చివరి అవకాశం అని నాగర్‌కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మదన్మోహన్ తెలిపారు. ఇప్పటివరకు డిగ్రీ లో అడ్మిషన్ పొందని విద్యార్థులు స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ ద్వారా నేరుగా కళాశాలలో చేరవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు తప్పనిసరిగా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకువచ్చి కళాశాలలో సంప్రదించాలని సూచించారు. సోమవారం, మంగళవారం మాత్రమే ఈ స్పాట్ అడ్మిషన్ సదుపాయం అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఇదే చివరి అవకాశం కాబట్టి ఆసక్తి ఉన్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ విద్యా సంవత్సరానికి మరల డిగ్రీఅడ్మిషన్ అవకాశం ఉండదని నాన్ లోకల్ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు 9010396939, 9492172455 నంబర్‌ను సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ మదన్ మోహన్ తెలిపారు.

## రక్తదానంతో ఎన్నో ప్రాణాలు కాపాడవచ్చు : ఎస్సై



**భూత్పూర్ సెప్టెంబరు 14 (జనంసాక్షి) :** మహ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకుని ఆదివారం పట్టణంలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. జామియా,మదీనా,రహమత్ నజువానే కమిటీలు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.రక్త దాన శిబిరంలో ఎస్సై చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రక్తదానం చేయడం వల్ల అత్యవసర సమయాల్లో ఎన్నో ప్రాణాలు కాపాడగల్గుతామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు సంవత్సరానికి ఒకసారి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని వివరించారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుకు గా పాల్గొనడం ప్రేరణ కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో షర్ఫుద్దీన్, అహ్మద్, యాసీన్, అప్సర్, ఖాసీం,జాహింగీర్,నయ్యిం,జమీర్, అసద్, సాబేర్, రహమత్, అక్తర్, ముస్లిం యువకులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# విజయవంతంగా... మొబైల్ హెల్త్ క్యాంప్












**కల్వకుర్తి సెప్టెంబర్ 14( జనం సాక్షి)**

కల్వకుర్తి, వెల్దండ,చారకొండ మండలాల జర్నలిస్టులకు సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి మొబైల్ హెల్త్ క్యాంపు ద్వారా ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు విజయవంతంగా ముగిసాయి. మూడు మండలాలకు చెందిన దాదాపు 130 మందికి పైగా జర్నలిస్ట్‌లు, వారి కుటుంబ సభ్యులకు విజయ వంతంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్ ముఖ్య ఉద్దేశ్యం జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి అద్దం పట్టే వృత్తి చేస్తున్నారు. వారి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడానికి ఎక్కువ సమయం దొరకడం లేదు కాబట్టి ఈ నేపథ్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబాలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ క్యాంప్‌లో సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు మొదలగు డయాగ్నొస్టిక్ టెస్టులతో వారి రిపోర్ట్ మేరకు పముఖ డాక్టర్లచే సలహాలు,సూచనలతో పాటు ఆర్గానిక్ హెల్త్ కిట్స్ కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుంక ిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ పాత్రికే యులు సమాజానికి నిజాన్ని అందించడానికి కష్టపడుతున్నారని అయితే వారి ఆరోగ్యం కూడా లెక్కచేయకుండా సమాజంలో వార్తల కోసం నిరంతరం కష్టపడుతూ వారి ఆరో గ్యాలను కూడా చూసుకోకుండా ప్రభుత్వానికి ప్ర జలకు వారిదిగా పనిచేస్తున్నారని అందుకే ఈ ఉచిత హెల్త్ క్యాంప్ ప్రారంభించాం అని తెలి పారు. జర్నలిస్టులకు వారి కుటుంబాలకు ఉచిత వైద్య పరీక్షలు నిపుణుల సలహాలుసూచనలు అం దించి వారికి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం మా ప్రధాన లక్ష్యం అని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని ఆమనగల్ కల్వకుర్తి లో నిర్వహించిన హెల్త్ క్యాంప్ లలో మొత్తంగా 240 మందికి పైగా జర్నలిస్ట్ సోదరులకు మా సేవలు అందాయని మా ఆరోగ్య శిబిరం సేవలు ఉపయోగించుకొని, విజయవంతం చేసిన మీడియా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజే శారు. వివిధ మండలాల మీడియా మిత్రులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులునరేందర్ గౌడ్,రఘు, యాదయ్య, రమేష్ నాయక్,కొండల్ యాదవ్, శ్రీపతి,శేఖర్,శ్రీను,నాగిళ్ల శివ,మహేష్, కళ్యాణ్,భాస్కర్ పాల్గొన్నారు.

# ఆలయ షెడ్డు నిర్మాణానికి చక్రధర్ గౌడ్ ఆర్థిక సాయం

**- రూ. 2.5లక్షల అంచనాతో నిర్మాణానికి భూమి పూజ**

**నంగునూరు, సెప్టెంబరు 14,(జనం సాక్షి)**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని అభయాంజనేయ దేవాలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ కోసం అవసరమైన షెడ్డు నిర్మాణానికి ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఛైర్మన్, భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర నాయకుడు గాదగోని చక్రధర్ గౌడ్ ఆర్థిక సాయం అందివ్వడానికి ముందుకు వచ్చారు. ఈ షెడ్డును రూ. 2. 5లక్షలతో నిర్మించనున్నారు. ఇటీవల భక్తులు అందించిన విరాళాలతో పురాతనమైన అభయాంజనేయ స్వామి ఆలయాన్ని పునర్నిర్మించారు. ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అవసరమైన స్థలం అందుబాటు లో లేక పోవడంతో ఆలయం పక్కనే ఉన్న స్థలాన్ని భక్తులు అందించిన విరాళాలతో సేకరించారు. ఈ స్థలంలో అవసరమైన షెడ్డు నిర్మించేందుకు చక్రధర్ గౌడ్ ముందుకు వచ్చారు. దీంతో దీని నిర్మాణానికి అభయాంజనేయ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఛైర్మన్, భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర నాయకుడు గాదగోని చక్రధర్ గౌడ్ తదితరులు ఆదివారం భూమి పూజ చేశారు. చక్రధర్ గౌడ్ తన సొంత డబ్బులతో షెడ్డు నిర్మా ణం చేపట్టారని, అడిగిన వెంటనే



సహకరించిన ఆయనకు నంగునూరు గ్రామ ప్రజలు, అభయా ంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ ఆంజనేయ స్వామి వారి దర్శనం చేసుకొని షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు చక్రధర్ గౌడ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ కమిటీ అధ్యక్షుడు మెతుకు హన్మంత రెడ్డి, చక్రధర్ గౌడ్ యువసేన ప్రతినిధి గోనెపల్లి శివప్రసాద్ గౌడ్, గ్రామ పురోహితుడు ఆదిరాల సాయినాథ శర్మ, ఆలయ పూజారి రామాచారి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, మంత్రికి కృతజ్ఞతలు



**మక్తల్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి)**

నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు, తాగునీరు అందించే మక్తల్–నారాయణ పేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం లో భూము లు కోల్పోయిన రైతులకు మెరుగైన నష్టపరి హారం 20 లక్షలు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వాకిటి శ్రీహరికి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డికి జిల్లా రైతుల తరపున మక్తల్‌లో వారి స్వగృహంలో కలిసి జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్. నర్సి ంహా ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎత్తిపోతల పథకం పనులు తొందరగా ప్రారంభించి సాగునీరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# 40 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14 (జనం సాక్షి):** నాలుగు దశాబ్దాల తరువాత అందరూ కూడి ఒక్క చోట కలిసి ఆత్మీయ సమ్మేళనం కావడం అందరినీ ఆకర్షించింది. ఇప్పుడు ఎవరెవరో ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. కొందరు ఉన్నత స్థితిలో ఉండగా మరి కొందరు సామాన్య స్థితిలో ఉన్నా అందరూ చిన్ననాటి ప్రేమతో కలిసి ఒకరి కొకరు చిన్ననాటి గుర్తులను నెమరు వేసుకు న్నారు దాంతో పాటు దైవ సమానులైన గురువులను తమను గుర్తు పెట్టుకొని సన్మానించడం విశేషమే ఘటన ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగింది. శీల గార్డెన్‌లో నిర్వహించిన 1983 సంవత్సరం పదవ తరగతి, 1985 సంవత్సరం ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తమకు విద్యనేర్పిన గురువులు విఠల్ రావ్ నామజీ, పోలప్ప విఠల్ రావ్ ఆర్యా బుగ్గప్ప లక్ష్మి నారాయణ వెంకటమ్మ, దౌలత్, మల్లికార్జున్ బన్సీ కుమార్ లను పూలమాల శాలువ జ్ఞాపికలతో ఘనంగా సత్కారించారు. అంతకు ముందు ఎప్పి బాలు అభిమాన సంఘం చిన్నారులు చేసిన నృత్యం చూపరులనుఆకట్టు కున్నాయి. పగుడా కుల శ్రీనివాసులు, మాణిక్ ప్రభు ఉదయబాను శ్యామ్ సుందర్ గౌడ్ సరాఫ్ నాగరాజ్ కాకర్ల భీమయ్య పళ్ళ వెంకట్రా ములు ఆర్.ప్రభాకర్, రామకృష్ణ,సుధాకర్ రెడ్డి, లక్ష్మీకాంత్, సురేష్ లొంటే అరకంచిరవి సదా నంద్ చారి సోమ శేఖరయ్య పూసల్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 2,737 కేసుల పరిష్కారం

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి క్రైమ్ సెప్టెంబర్ 14 జనంసాక్షి:** జాతీయ మెగా లోక్ అదాలత్ లో 2,737 కేసుల పరిష్కారం అయ్యాయని,వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి జాతీయ లోక్ అదాలత్ లో వివిధ రాజీ పడదగిన, కేసులలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా షెడ్యూల్ ప్రకారం, రాజీ మార్గాన కేసులను పరిష్కరిం చడానికి శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి, పోలీస్ అధికా రులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి వనపర్తి జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్టేషన్లలో నమోదయి కోర్టు విచారణలో ఉన్న ఐపిసి కేసులు 171,డ్రంక్ అండ్ డ్రైవ్ ఎమ్ వి యాక్ట్ యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 514,ఈ పెట్టి కేసులు 2007,సైబర్ క్రైమ్ 45 కేసులలో 15,10,698 రూపాయలు బాధితుల అకౌంట్ కి రిఫండ్ చేయడం చేశారు. సంబంధిత బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూశారు.లోక్ అదాలత్ లో 2,737 కేసులు పరిష్కరించడం జరిగిందని, కేసులను పరిష్కరిం చడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని,కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు. కోర్టు కానిస్టేబుల్ ప్రతిరోజు మానిటర్ చేసిన ఎస్పై త్వరలో రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు.





## అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**- దర్శించుకున్న డిఎస్పి వెంకట్ రెడ్డి , మాజీ పాలకమండలి చైర్మన్ రాజశేఖర్ రెడ్డి**

**ఉర్కొండ సెప్టెంబర్ 14, (జనం సాక్షి) :** మండలంలోని ఊరుకొండ పేట శ్రీ అభయ ఆంజనేయస్వామిని ఆదివారం కల్వకుర్తి డి.ఎస్.పి వెంకట్ రెడ్డి ,దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ బేక్కర రాజశేఖర్ రెడ్డి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పాలకమండలి చైర్మన్ సత్యనారాయణ రెడ్డి వచ్చిన అతిథులను శాలువాలతో సన్మానించారు. పాలకమండలి సభ్యులు బంగారయ్య, రమేష్, అర్చకులు ఎక్స్ అఫీషియ నెంబర్ మహేష్ , అర్చకులు దత్తాత్రేయ శర్మ, ప్రవీణ్ శర్మ, ఊరుకొండ పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ లచ్చ నాయక్, కానిస్టేబుల్ హర్ష, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లంబాడా ఆత్మగౌరవ సభను విజయవంతం చెయ్యాలి

**- గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్**



**సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 14 (జనం సాక్షి)**
ఈ నెల 19న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే తెలంగాణ లంబాడ ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని ఆదివారం గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ అన్నారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొల గించాలని చేస్తున్న కుట్రకు విరుద్ధంగా నిర్వహించే ఆత్మగౌరవ సభకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలోని గిరిజన తండాల వారు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ నాయక్,ఫుల్ సింగ్ నాయక్, రానా, రాథోడ్, శ్రీకాంత్, సుధీర్, కళ్యాణ్ రవి నాయక్ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవ




**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 14 (జనం సాక్షి)**
దయానంద విద్యా సమితి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గత ఏడాది నుంచి దయానంద విద్యా మందిర్ పాఠశాలలో ఉచిత వైద్య సేవ అందిస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని దయానంద విద్యా మందిర్ లో ప్రతి ఆదివారం అనుభవజ్ఞులైన క్వాలిఫైడ్ డాక్టర్లచే చికిత్సతో పాటు ఉచితంగా బీపీ చెకింగ్ చేయడం, అవసరమైన మందులు అందించడం జరుగుతుంది. వేదనగర్, మోమిన్ మొహల్లా, రాం నగర్, రాఘవేంద్ర కాలనీ తదితర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ ఆదివారం డాక్టర్ వరలక్ష్మి, స్త్రీ వ్యాధి నిపుణురాలు వైష్ణవి హాస్పిటల్ గద్వాల వారు ఉచిత వైద్య సేవ అందించారు. సుమారు 80 మంది మహిళలు వైద్య సేవను సద్వినియోగం చేసుకున్నారు. వీరికి కావలసిన మందులు ఉచితంగా అందించారు. అలాగే దయానంద విద్యాసానికి ఆధ్వర్యంలో ప్రతిరోజు 30 మంది వృద్ధులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో విద్యా మందిర్ కరస్పాండెంట్ పుట్ట శ్రీనివాస్ ఆర్య, ప్రిన్సిపాల్ హరినాథ్ రెడ్డి, హెడ్మాస్టర్ సత్యకుమార్, విద్యా సమితి శ్రేయోభిలాషులు పూర్వ విద్యార్థులు పబ్బతి సుధాకర్,జేపి ప్రదీప్, ఫార్మాసిస్టులు రామ్‌చందర్ సపారే, జే వినయ్, పూర్వ విద్యార్థులు గణప నరేంద్ర, మనోజ్ ధోత్రే, దత్తాత్రేయ,కార్యక్రమ కన్వీనర్ కళ్యాణ్, చంద్రమౌళి, నవీన్ యాదవ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేసిన, చేయించిన కఠిన చర్యలు

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి క్రైమ్ సెప్టెంబర్ 14 జనంసాక్షి :** బాల్యవివాహాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో అందరు భాగస్వామ్యం కావాలని, బాల్య వివాహాలను ప్రోత్సహిం చడం, నిర్వహించడం వంటి చర్యలకు పాల్పడేవారిపై తప్పనిసరిగా కేసులు నమోదు చేస్తామని, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల్యానికి మూడుముళ్ల బంధం వద్దని బాల్య వివాహం చేసి బాలికల భవిష్యత్తును నాశనం చేయొద్దని, చదువుకో వాల్సిన వయస్సులో ఆడపిల్లలను పెళ్లి పీటలు ఎక్కించి వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేస్తున్నారని, చదువుతోపాటు జీవిత పాఠా లు నేర్పకుండానే వివాహ బంధంలోకి నెట్టివేస్తున్నారని, ఆడపిల్లలను ఎప్పు డూ ఇంటికి భారం అనుకోవద్దని బాల్యవివాహాలు చేయవద్దని అన్నారు. బా ల్య వివాహాల నియంత్రణకు గ్రామ స్థాయిలో "గ్రామీణ స్థాయి బాలల సం రక్షణ కమిటీ (వీసీపీసీ), మండల బాలల పరిరక్షణ కమిటీ (ఎమ్ సి పి సి)" ఏర్పాటు చేసి అవగాహణ కల్పిస్తు "చైల్డ్ మ్యారేజ్ ప్రివెన్షన్" సందర్భ ంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తూ బాలల సంరక్షణకు 24 గంటలు హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ '1098 అందుబాటులో ఉంటుందా న్నారు. బాలికలను, మహిళలను, ప్రేమపేరుతో వేధిస్తే,కేసులు నమోదు చేసి రౌడీషీట్ ఓపెన్ చేస్తామని అన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు లయన్స్ క్లబ్ సత్కారం



**మక్తల్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** మక్తల్ లయన్స్ క్లబ్ ఆఫ్ భీమా ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షక్ వందనం కార్యక్రమంలో భాగంగా ఇద్దరు ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి సత్కరించారు. గోలపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుంచి ఎన్. ఇందిరా, వడ్వాట్‌లోని ఎంపీపీఎస్ నుంచి ఉల్లిగండ్ల వెంకటయ్య ఈ అవార్డుకు ఎంపిక య్యారని ఆదివారం మక్తల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్య ఆంజనేయులు తెలిపారు. వడ్వాట్‌లోని ఎంపీపీఎస్‌లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఉల్లిగండ్ల వెంకటయ్యకు 23 సంవత్సరాల బోధనా అనుభవం ఉంది. అన్ని సబ్జెక్టులలో తనదైన శైలిలో విద్యను బోధిస్తూ, విద్యా విధానాలు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉత్తమ జిల్లా ఉపాధ్యాయుడి అవార్డును అందుకున్నారు. గత సంవత్సరం ఆగస్టులో గోలపల్లి ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వచ్చిన ఎన్. ఇందిరా భూత్పూర్ పాఠశాలను ఆంగ్ల మాధ్యమంలో మండలంలోని ఒక మోడల్ పాఠశాలగా మార్చడంలో కృషి చేశారు. గోలపల్లిల పాఠశాలలో జాలీ ఫోనిక్స్, యంగ్ ఆరేటర్ క్లబ్ వంటి నూతన బోధనా పద్ధతులను ప్రవేశపెట్టి, విద్యార్థులకు ఆంగ్లంలో నైపుణ్యాన్ని పెంపొం దించారు. ఉల్లిగండ్ల వెంకటయ్య, ఎన్. ఇందిరలను లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 ఎ తరపున మహబూబ్‌నగర్‌లోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో సన్మానించి, ఉత్తమ ఉపాధ్యాయులుగా మెమొంటోలను అందజేశారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

**మల్దకల్ సెప్టెంబర్ 14 (జనంసాక్షి)**



జోగులాంబగద్వాల జిల్లా మల్దకల్ మండలం పెద్దొడ్డి గ్రామానికి చెందిన రైతు జయరాములు గౌడ్ ఆవు విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. ఆదివారము వ్యవసాయ పొలంలో మెయ్యడానికి వెళ్లిన ఆవులు ప్రమాదవశాత్తున విద్యుత్ ట్రాన్స్ఫారం వద్ద ఒక ఆవుమృతి చెందింది.మిగతా ఆవులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని బాధితుడు తెలిపారు.దాదాపు 50 వేలు విలువ ఉంటుందని,ప్రభుత్వపరంగా రైతు కుటుంబాన్ని ఇన్సూరెన్స్ పథకం కింద ఆదుకోవాలని కోరారు.



## ఫోటోగ్రాఫర్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

### - మంత్రి వాకిటి శ్రీహరి

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
జిల్లాలో ఉన్న ఫోటోగ్రఫర్‌ల సమస్యలు పరిష్కరించి వారి అభివృద్ధికి కృషి చేస్తామని పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, డీసీసీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పేట డీసీసీ కార్యాలయంలో పట్టణ ఫోటో యూని యన్ అధ్యక్షులు రాజేష్ ఘాట్ తో కలిసి ఫోటో ఎగ్జిబిషన్ సంబంధిత కరపత్రాలను విడుదల చేశారు. సెప్టెంబర్ 19,20,21న హైదరాబాద్‌లో జరగనున్న ఫోటో ఎగ్జిబిషన్ను తిలకించాలని పట్టణ ఫోటో యూనియన్ అధ్యక్షులు రాజేష్ ఘాట్, సీనియర్ ఫోటోగ్రాఫర్ లు లిఖి రఘు బాబు,బస్వరాజ్, మంత్రి వాకిటి శ్రీహరి ని, డీసీసీ మాజీ అధ్యక్షుడు శివకుమార్‌ని కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గందె చెంద్ర కాంత్, పట్టణ ఫోటో యూనియన్ నాయకులు పుండన్,గంగాధర్, మునీర్, వినోద్ అర్షిద్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘాన్ని బలోపేతం చేస్తా

### - దివ్యాంగుల మండల అధ్యక్షుడు గోపాల్

**చిన్నశంకరంపేట సెప్టెంబర్14 (జనం సాక్షి)**



మండల కేంద్రంలో దివ్యాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు ఆదివారం మండల సముదాయం ముందు నిర్వహించారు. దివ్యాంగుల సమస్యలు పట్ల, చేసిన కృషిని చర్చించి, ప్రత్యేక కార్యాచరణ కమిటీ ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించారు. నూతన దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడిగా రెడ్డి గోపాల్ నియమాపకమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మురళీ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు, హాజరై మాట్లాడుతూ, దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే దివ్యాంగుల పెన్షన్, వృద్ధుల, వితంతుల, చేనేత, బీడీ, ఒంటరి, కార్మికుల పెన్షన్లను వెంటనే పెంచాలని వారు డిమాండ్ చేశారు. తాసిల్దార్ కార్యాలయంను ముట్టడిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు సత్యనారాయణ గౌడ్, రమేష్,దత్తు,తుమ్మ శంకర్, స్వరూప, విట్టల్ ,చిప్పకృష్ణ, రమేష్, జగ్గారి నర్సింలు, సాన గోపిక, యాదవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం పని చేయాలి

### - భాజపా రాష్ట్ర కార్యదర్శి పరణిత

**పాపన్నపేట, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):**
ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలని భాజపా రాష్ట్ర కార్యదర్శి కరణం పరిణిత సోమశేఖర్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఆదివారం ఏడుపాయల రాజగోపురంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఇటీవల పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఆమెను నియమించడంతో రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆమె స్వగ్రామం కొత్తపల్లిలో మాట్లాడుతూ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి ఎన్నికల్లో గెలుపుకు కృషి చేయాలన్నారు. పార్టీ మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్,మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మందాపురం సతీష్,జిల్లా నాయకులు బికొండ రాములు తదితరులు ఉన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి

**మక్తల్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని మినీ గ్రౌండ్‌లో కంట్రీ క్లబ్ వ్యవస్థాపకులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ టీచర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ను తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువ జన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గురువులు కేవలం విద్యనే కాకుండా సమాజానికి మార్గదర్శకులు. క్రీడలు ఆరోగ్యాన్ని, ఆనందాన్ని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయి. గురువుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ఒక మంచి ఆవిష్కరణ అన్నారు. ప్రభుత్వం క్రీడలకు అవసరమైన అన్ని విధాల ప్రోత్సాహం అందిస్తూనే ఉంటుంది అని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యావేత్తల మధ్య ఐక్య త, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కలిగిస్తాయని,



మక్తల్ నుంచి రాష్ట్ర స్థాయిలో ప్రతిభా వంతులు మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు.

## పూర్వ విద్యార్థికి ఉపాధ్యాయుడి చేయూత

**- వీల్ చైర్ అందించిన పూర్వ ఉపాధ్యాయుడు ఆడెపు శ్రీను - కృతజ్ఞతలు తెలిపిన పూర్వ విద్యార్థులు**



**చేర్యాల సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :**
చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామ పూర్వ ఉపాధ్యాయుడు ఆడెపు శ్రీనివాస్ అదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి మేర్గోజు స్వప్న పక్షవాతంతో ఇబ్బంది పడుతూ నడవలేని స్థితిలో ఉండగా తోటి స్నేహితుడు కత్తుల భాస్కర్ రెడ్డి పూర్వ ఉపాధ్యాయుడు ఆడెపు శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి నడవలేని పరిస్థితిలో ఇబ్బంది పడుతున్న పూర్వ విద్యార్థి కి టూ ఇన్ వన్ కమాండ్ వీల్ చైర్ తీసుకుని స్వయంగా మెరుగు సప్న ఇంటికి వెళ్లి ఆదివారం వీల్ చైర్ అందజేశారు. సహకరించిన పూర్వ ఉపాద్యాయుడిని శాలువాతో సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వికలాంగ విద్యార్థి చేయూతనందించాలని అడిగిన వెంటనే టూ ఇన్ వన్ కమాండ్ వీల్ చైర్ అందించినందుకు పూర్వ విద్యార్థుల తరఫున, పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మేడబోయిన కుమార్, మెరుగోజు బాలలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను సందర్శించిన కొమ్మూరి



**చేర్యాల సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :**
మండలంలోని కాశగుడిసెలు, ముస్త్యాల, కడవేరుగు, చుంచనకోట గ్రామాలను కార్యకర్తలతో కలిసి గ్రామ ప్రజల అభిమానం మేరకు ఆదివారం జనగామ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో నీరుపేదల కళలు సాకారం అయ్యాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజా ప్రభుత్వంగ నిలిచిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లేశం, దాసరి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బందిగ రాకేష్ కృష్ణన్, అందె నాని బాబు, ఆడెపు చంద్రయ్య, తడక లింగం, పాల లక్ష్మి నారాయణ, భైరగోని భాను, గూడెపు మహేష్, కొల్పుల యాదగిరి, రంగు శంకర్, గూడెపు మైసయ్య, వినయ్, వెంకటస్వామి, తాటికొండ వేణు గోపాల్, షేక్ సమీర్, తన్నీరు బాలమణి, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## భవాని మాత దీక్ష స్వాముల పాదయాత్ర





**నిజాంపేట్ సెప్టెంబర్ 14 (జనం సాక్షి)**
నిజాంపేట మండలంలోని బాల్కంచేల్క తండ గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ విశ్వ పాలిని జ్వాలాముఖి భవాని శ్రీ సేవాలాల్ మహారాజ్ మహా మందిరం ధర్మకర్త మండలి మూడు లలితా కిషన్ ఆధ్వర్యంలో స్వాములు అందరు పాదయాత్ర బైలుదేరి వెళ్లారు. భక్తి శ్రద్ధలతో అర్ధమండలి దీక్షలు కొండాపూర్ పీఠాధిపతి సంఘం మహారాజ్ చేతులమీదు గా 51మంది మాల ధారణ చేపట్టారు. పాద యాత్రలో భాగంగా మాలధారణ స్వాములు ప్రయాగ్ రాజ్, గంగా నది, యమున నది, సరస్వతి నది దర్శించుకున్నారు.

## దేశం కోసం పని చేయాలి

### - భాజపా రాష్ట్ర కార్యదర్శి పరణిత

**పాపన్నపేట, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):**
ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలని భాజపా రాష్ట్ర కార్యదర్శి కరణం పరిణిత సోమశేఖర్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఆదివారం ఏడుపాయల రాజగోపురంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఇటీవల పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఆమెను నియమించడంతో రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసం దర్భంగా ఆమె స్వగ్రామం కొత్తపల్లిలో మాట్లా డుతూ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి రాబో యే ఎన్నికల్లో గెలుపుకు కృషి చేయాలన్నారు. పార్టీ మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్,మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మందాపురం సతీష్,జిల్లా నాయకులు బికొండ రాములు తదితరులు ఉన్నారు.



### జర్నలిస్టులుగా నాడు సిద్దిపేట విజయ గాథ వ్రాసిన మీరు...

# నేడు అభివృద్ధిపై ఆలోచించాలి

- జర్నలిస్టులకు అన్ని సమయాల్లో అండగా ఉన్నాం
- సిద్దిపేట నియోజకవర్గం జర్నలిస్టులకు సొంత ఖర్చులతో హెల్త్ పాలసీ
- జర్నలిస్టుల ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట బ్యూరో సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన జర్నలిస్ట్ ల ఆత్మీయ సమావేశం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు లకు కరోనా సమయంలో చాలా ఇబ్బందులు పడ్డారని, జర్నలిస్టులు బయటకు కనబడేంత లోపట ఉండదని వారికి చాలా కష్టాలు ఉంటాయని చెప్పారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో జర్నలిస్టు లకు అన్ని విధాల సహాయం చేసామని, కరోనా సమయంలో నేను ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండి అనేకమంది జర్నలిస్టులను కాపాడుకున్నామని గుర్తు చేశారు. బి.ఆర్.ఎస్ అదికారంలో ఉన్నప్పుడు మన సిద్దిపేటకు చాలా రాష్ట్రంల నుండి సిద్దిపేటను చూడడానికి వచ్చారని సిద్దిపేట దేశానికి ఆదర్శంగా నిలుపుకున్నామని చెప్పారు. సిద్దిపేట ఎన్నో రాష్ట్రాల వారు ఇక్కడి వచ్చి చూసి నేర్చుకొని వెళ్లారు.. సిద్దిపేట అభివృద్ధి పాఠం..ప్రగతి కి ప్రయోగ శాల అని మేచ్చుకున్నారన్నారు. భారతదేశంలోని చాలా మంది ఇతర దేశాల వారు మన ఇబ్రహింపూర్‌కు వచ్చి చూసారన్నారు. భారత దేశంలో ఉండే బ్రటిష్ అంబాసిడర్ వచ్చి చెత్త కాంపోస్ట్ తయారి విధానాన్ని చూశారని ఎంతో మంది సిద్దిపేట భేష్ అన్నారు. ఆయిల్‌పామ్ తోటలు అంటే తెలియని వారికి అ పంటను పరిచయం చేసి అత్యదికంగా దిగుబడి వచ్చేలా చేసామని.. కానీ నాడు విజయ గాథల సిద్దిపేటను మీరు ఎంతో అద్భుతంగా వ్రాసారు అలాంటి సిద్దిపేట నేడి అభివృద్ధి పనులు ఆగిపోయి వెక్కినరించే విధంగా మారిందని అభివృద్ధి ని అర్ధంతరంగా ఆగిన సిద్దిపేటగా అయిందని ఆవేదన వ్యక్తం చేసారు.. మన ఈరోజు చూస్తే అభివృద్ధి మొత్తం ఆగిపోయింది.. సిద్దిపేటకు మంజూరు అయిన వెటర్నరీ కళాశాల ను కొడంగల్‌కు తరలించుక పోయాడు.. సిద్దిపేట ప్రజల ఆరోగ్యం కొరకు నిర్మించిన వెయ్యి పడకల ఆసుపత్రి పనులు అర్ధాంతరంగా అపారన్నారు.. చిన్నకోడుర్ ఫోర్ లైన్ రోడ్ మద్యలోనే అగిపోయినాయి. రెండు సంవత్సరాల లో అవుటర్ రింగ్ రోడ్డులో ఉండే గుంతలను కూడా పూడ్చలేదన్నారు.. శిల్పా రామం శిలా పలకానికే పరిమితం అయిందన్నారు.అ రోజు విజయాలను వార్తలుగా రాశారు ఇప్పుడు సిద్దిపేట అభివృద్ధి కష్టాల పై కూడా సిద్దిపేట జర్నలిస్ట్ లుగా బాధ్యత గా అలోచించండి. రెండు సంవత్సరాల లో ఒక్క రూపాయి కూడా రాలేదు.. ఒక్క పని కూడా జరగలేదన్నారు. పాతవి ఆపారు.. కొత్త పనులు ఒక్కటి తేలేదనిచెప్పారు..ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ గారు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సిద్దిపేట నియోజకవర్గ జర్నలిస్టులు పాల్గొన్నారు.

---

# 22 దేశాల్లో హిందీ అధికారిక భాషగా గుర్తింపు

### జనాభాలో 43.63 శాతం మందికి హిందీ పై పట్టు

### టిటియు జిల్లా అధ్యక్షులు పి. ప్రసాద్

**సంగారెడ్డి, సెప్టెంబర్ 14 (జనం సాక్షి) :** రాజ్యాంగంలోని ఆర్టికల్ 343 ప్రకారం దేశంలోని గుర్తించబడ్డ 22 దేశాల్లో హిందీని అధికారిక భాషగా గుర్తించడం జరిగిందని.టీటీయు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి. ప్రసాద్ పేర్కొన్నారు. హిందీ దివస్ సందర్భంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ హిందీ దివస్ ఏటా 14 సెప్టెంబర్‌న దేశం ఘనంగా జరుపుకుంటుందన్నారు. దేవనగిరి లిపి నుంచి తీసుకుని భారత అధికారిక భాషగా హిందీని గుర్తించడం జరిగిందని తెలిపారు . భారత అధికారిక భాషగా హిందీని గుర్తించడంలో ఎనలేని కృషి చేసిన బియోహార్ రాజేంద్ర సింహ పుట్టిన రోజు కూడా సెప్టెంబర్ 14న కావడం విశేషం అన్నారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 343 ప్రకారం దేశంలోని గుర్తించబడ్డ 22 దేశాల్లో హిందీని అధికారిక భాషగా గుర్తించడం జరిగిందని, హిందీ దివస్ సందర్భంగా హిందీ భాషను గౌరవించుకోవడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా పలు సంస్కృతులకు చెందిన పండ గలను కూడా ఈ రోజు పాటిస్తా రన్నారు. సెప్టెంబర్ 14వ తేదీన రాజ్‌భాష కీర్తి పురస్కార్, రాజ్‌భాష గౌరవ్ పురస్కార్ అవార్డులను హిందీ భాష కోసం విశేష కృషిని చేసిన వ్యక్తులకు లేదా సంస్థలకు ప్రదానం చేయడం ఆనవాయితీగా వస్తుంది అన్నారు.





#### అధికారిక భాషగా గుర్తించడంలో కవులు రచయితల కృషి

- టీ టీయు జిల్లా మహిళ ఉపాధ్యక్షులు ఎ. సౌజన్య



హిందీ భాషను అధికార భాషగా గుర్తించడంలో కవులు రచయితల కృషి ఉందని టి టియు మహిళా ఉపాధ్యక్షురాలు, మునిపల్లి మోడల్ పాఠశాల ఉపాధ్యాయురాలు ఏ. సౌజన్య అన్నారు. వీరిలో బియోహార్ రాజేంద్ర సింహ, మైథిలి శరణ్, హజారీ ప్రసాద్ ద్వివేది, కాకా కాలేల్కర్, సేత్ గోవింద్ దాస్‌లాంటి ప్రముఖులు ఉన్నారని ఆమె అన్నారు. హిందీ అనేది ఇండో-యూరోపియన్ భాషా కుటుంబానికి చెందినదని, పర్షియన్ పదం హింద్ నుంచి హిందీ అనే పదం తీసుకున్నారు. 11వ శతాబ్దంలో టర్కీ పాలకులు దేశంపై దండ యాత్రకు వచ్చిన సమయంలో హిందీ అనే పదాన్ని వినియోగించారని, అంటే ఇండస్ నది ప్రవహించే నేల అని అర్థం ఆమె పేర్కొన్నారు.

#### జాతీయ అంతర్జాతీయ హిందీ దివస్ మధ్య తేడా

- టిటియు ప్రధాన కార్యదర్శి, శెట్టి రవికుమార్



2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 121 భాషలు, 270 మాతృ భాషలు ఉన్నాయని, దేశ జనాభాలో 43.63 శాతం మంది హిందీ మాట్లాడుతున్నారని టిటియు ప్రధాన కార్యదర్శి శెట్టి రవికుమార్ అన్నారు. రూ.52 కోట్లకు పైగా ప్రజలు హిందీ మాట్లాడుతారని అంచనా ఉందన్నారు. జాతీయ హిందీ దినోత్సవంకు అంతర్జాతీయ హిందీ దినోత్సవంకు కొంత తేడా ఉందని తెలిపారు. రెండిటి ఉద్దేశం లేదా లక్ష్యం హిందీని ప్రమోట్ చేయడమే అయినప్పటికీ రెండిటి చరిత్ర విశిష్టత వేర్వేరుగా ఉందన్నారు. జాతీయ హిందీ దినోత్సవం (హిందీ దివస్) సెప్టెంబర్ 14వ తేదీన భారత్‌లో జరుపుకుంటామని ఇదే రోజున హిందీని భారత అధికారిక భాషగా గుర్తించడం జరిగిందని గుర్తు చేశారు. అంతర్జాతీయ హిందీ దినోత్సవంను జనవరి 10వ తేదీన జరుపుకుంటామని, 1975లో నాగ్‌పూర్‌లో జనవరి 10వ తేదీన తొలి అంతర్జాతీయ హిందీ సమావేశం జరిగిందన్నారు. ఇందుకు గుర్తుగా అంతర్జాతీయ హిందీ దినోత్సవంను జరుపుకుంటుమని ఆయన తెలిపారు.